ChimataMusic.com
Patha Patala Parnasala

# చలి చలిగా ఉందిరా.. ఓయ్ రామా.. ఓయ్ రామా

చిత్రం: మా ఇద్దరి కథ (1977)

పాడినవారు: రామకృష్ణ, సుశీల

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత:

---

పల్లవి:

చలి చలిగా ఉందిరా.. ఓయ్ రామా.. ఓయ్ రామా

గిలిగిలి పెడుతుందిరా.. ఓయ్ రామా.. ఓయ్ రామా

చలి చలిగా ఉందిరా.. ఓయ్ రామా.. ఓయ్ రామా

గిలిగిలి పెడుతుందిరా.. ఓయ్ రామా.. ఓయ్ రామా

కట్టు తప్పిపోయింది నా మనసు

గట్టు దాటిపోయింది నా వయసు

వేడి వేడి కౌగిలింత కోరిందీ

ChimataMusic.com
Patha Patala Parnasala

చలి చలిగా ఉందిరా.. ఓయ్ రామా.. ఓయ్ రామా

గిలిగిలి పెడుతుందిరా.. ఓయ్ రామా.. ఓయ్ రామా

పిచ్చివాణ్ణి చేస్తుంది నీ సొగసు

కొత్తరుచులు కోరింది నీ వయసు

ముందు వెనకలాడింది నా మనసు

చలి చలిగా ఉందిరా.. ఓయ్ రామా.. ఓయ్ రామా

గిలిగిలి పెడుతుందిరా.. ఓయ్ రామా.. ఓయ్ రామా

చరణం 1:

వానజల్లు పడుతుంటే.. ఒళ్ళు ఝల్లుమంటుంటే

ఎదురుగా నువ్వుంటే.. నేను నిలువలేకుంటే

ఒంటరిగా ఈ రేయి.. ఘడియైనా గడిపేది

ఎలా.. ఎలా.. ఎలా ఎలా ఎలా

గాలివాన వడి తెలుసు.. కన్నెపిల్ల వేడి తెలుసు

ఇద్దరమూ ఒకటైతే ఏమౌతుందో తెలుసు

వెరపైనా లేకుండా.. పడుచుదనం పొరపడితే

ఎలా.. అబ్బ ఎలా.. ఎలా ఎలా ఎలా ఎలా ఎలా

చలి చలిగా ఉందిరా.. ఓయ్ రామా.. ఓయ్ రామా

గిలిగిలి పెడుతుందిరా.. ఓయ్ రామా.. ఓయ్ రామా

చరణం 2:

తనువు తడిచి పోతుంటే.. తపన పెరిగి పోతుంటే

ఉరుములతో.. మెరుపులతో ఉలికి ఉలికి పడుతుంటే

నేనేమో రమ్మంటే.. నీవేమో రాకుంటే

ఎలా.. ఎలా.. ఎలా ఎలా ఎలా

పైటచెంగు పైకెగసి.. పైన పైన పడుతున్నా

కురులలోన ముత్యాలు.. మరిమరి ఊరిస్తున్నా

మాటలతో కవ్విస్తూ.. చూపులతో వారిస్తే

ఎలా.. ఎలా.. అబ్బ ఎలా ఎలా ఎలా

చలి చలిగా ఉందిరా.. ఓయ్ రామా.. ఓయ్ రామా

గిలిగిలి పెడుతుందిరా.. ఓయ్ రామా.. ఓయ్ రామా

చలి చలిగా ఉందిరా.. ఓయ్ రామా.. ఓయ్ రామా

గిలిగిలి పెడుతుందిరా.. ఓయ్ రామా.. ఓయ్ రామా

ChimataMusic.com
Patha Patala Parnasala